

# అక్షరార్చన
# AKSHARARCHANA




## 5.పద్య పరిమళం – పాఠ్య ప్రణాళిక



పాఠంపేరు: పద్య పరిమళం

తరగతి: 7 వ

ఉపాధ్యాయుని పేరు: ఎన్.పార్థ సారథి. పాఠశాల సహాయకులు(తెలుగు)

కాలాంశాల సంఖ్య: 14

N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

***సాధించాల్సినసామార్థ్యాలు:-***

అ) అవగాహన – ప్రతిస్పందన

I. వినడం-మాట్లాడడం: పాఠ్యాంశంలోని పద్యాలను భావ,రాగయుక్తంగా చదివి,భావాలను సొంతమాటల్లో చెప్పించడం.

II.చదవడం-అవగాహన చేసుకోవడం: పాఠంలోని పద్యాలు సమగ్రంగా అర్థం చేసుకొని, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు చెప్పగలగడం,రాయగలగడం.

ఆ) వ్యక్తీకరణ – సృజనాత్మకత

III.స్వీయరచన: పద్యభావాలను అవగాహన చేసికొని, ప్రశ్నలకు ఉచితరీతిన సమాధానాలు సొంతంగా రాయగలగడం.

IV. సృజనాత్మకత: పద్యభావాల ఆధారంగా నేర్చుకున్న మంచి గుణాలను రాయడం.

ఇ) భాషాంశాలు

V. పదజాలం: అర్థాలు,సొంతవాక్యాలు,పర్యాయపదాలు,వ్యతిరేఖపదాలు,ప్రకృతి-వికృతులను తెలుసుకొని రాయగల్గడం, పాఠ్యభాగంలో ఇచ్చిన నియోజనాలను పూర్తిచేయడం.

VI.వ్యాకరణాంశాలు: ఉకార, సవర్ణ, యడాగమసంధులు, షష్ఠి విభక్తి, చతుర్థీ విభక్తి, ఆగమం, ఆదేశం గురించి తెలుసుకోవడం.

VII.ప్రాజెక్ట్ వర్క్: శతక కవులకు సంబంధించిన విషయాలను సేకరించి పట్టిక రాయడం.

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

లోకంలో మంచి చెడులను, లోక ధర్మాలను, లోకరీతులను తెలియజేసి, విద్యార్థుల సుతిమెత్తని మనసులలో నైతిక విలువలు పెంపొందింప చేయడానికి,వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి ఈ 'పద్య పరిమళం 'అను పాఠ్యాంశం ఉపకరిస్తుంది. ఓర్పు వలన కలిగే లాభం,ధనం ఉండుట వలన కలిగే మార్పులు,పెద్దలను సేవించడం వలన కలిగే ఫలితాలు,సత్యం విలువ,గురువుల పట్ల గౌరవం , మొదలైన అంశాలను విద్యార్థులకు తెలియజేయడం ఈ పాఠ్యాంశ ఉద్దేశ్యం.

ఆ) ప్రక్రియ : శతకం. ** ప్రాచీన పద్య ఛందస్సు ను అనుసరించి రచించిన తెలుగు పద్యాలు వృత్తం,జాతి,ఉపజాతులు అని 3 విధాలు**

1.శతకం అంటే 100 పద్యాల రచన. (కొన్ని శతకాలలో 100 కు పైగా కూడా పద్యాలు ఉండవచ్చు)

2.శతక పద్యాల చివర ' మకుటం' ఉంటుంది (మకుటం అనగా ' కిరీటం' అని అర్థం. మనిషికి కిరీటం ఎంతటి అందాన్ని ఇస్తుందో పద్యానికి అలా)

ఉదా:గువ్వల చెన్నా!, కుమారా !, కాళి కాంబ హంస కాళికాంబ !, అఖిల లోకమిత్ర ఆంధ్ర పుత్ర !,భాస్కరా! ము.వి.

3. ఇవి 'ముక్తకాలు' (అనగా ఏ పద్యభావం ఆ పద్యభావంతో పరిసమాప్తమౌతుంది. ఈ పద్యాలు స్వతంత్రాలు.)

4. కవి పద్యాన్ని ఏఛందస్సుతో ప్రారంభిస్తే శతకం అంతా అదే ఛందస్సుతో అన్నీ పద్యాలు రాయాల్సి ఉంటుంది.

ఆ) ఆధారం : వివిధ కవుల శతక రచనలు .

ఇ) ప్రత్యేకత : ఓర్పు వలన కలిగే లాభం,ధనం ఉండుట వలన కలిగే మార్పులు,పెద్దలను సేవించడం వలన కలిగే ఫలితాలు,సత్యం విలువ,గురువుల పట్ల గౌరవం మొదలైన అంశాలు, వివిధ శతక కవుల శతకాల పరిచయం ఇత్యాది.

ఈ) సాధించే సామర్థ్యాలు: 1. పాఠ్యాంశంలోని పద్యాలను భావంతో ,రాగంతో పాడగలగడం.

2. పద్యాలలోని నీతిని గ్రహింపజేసి విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించడం.

3. పాఠంలోని పదాలను సొంతవాక్యాలలో ఉపయోగింపజేయడం.

4. కొన్ని శతకాలను సేకరించి శతక పద్యాలను నేర్చుకొనేలా వారిలో ఆసక్తిని కలిగించడం .

ఉ). పరిశీలనా గ్రంథాలు: ఆంధ్రమహాభాగవతం,గువ్వల చెన్న శతకం, కుమార,కాళీకాంబ సప్తశతి,నగజా,హితోక్తి,ఆంధ్రపుత్ర,భాస్కర,సుభాషిత రత్నావళి. తెలుగునిఘంటువు, పెద్ద బాలశిక్ష.

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

# మొదటి సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 1 వ పీరియడ్ | **విననడం – ఆలోచించి మాట్లాడడం**<br><br>శీర్షికా ప్రకటనం<br><br>పాఠ్యభాగ వివరాలు | **1. ఉపోద్ఘాతం-పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>i) ఉన్మిఖీకరణ – చిత్రం గురించి మాట్లాడడం<br>తరగతి కృత్యంగా చర్చను నిర్వహిస్తాను.<br><br>ఈ రోజు మనం కొన్ని నీతిపద్యాలను నేర్చుకుందాం !<br>*శీర్షికా ప్రకటనం నల్లబల్ల పైగావిస్తాను*<br><br>**2. బోధన,చర్చ - అవగాహన**<br>* ఉద్దేశ్యం పిల్లలచే చదివించి చర్చను నిర్వహిస్తాను.<br>*శతక ప్రక్రియను పరిచయం చేస్తాను.<br>* పాఠ్యభాగ వివరాలను కూడా పిల్లలచే చదివించి చర్చను నిర్వహిస్తాను. | <br><br><br>పద్యపరిమళం<br><br>**శతకం –ప్రక్రియ**<br>1. శతకం అనగా నూరు పద్యాల రచన.<br>2. ఇవి ముక్తకాలు.<br>3.మకుట నియమాన్ని కలిగి ఉంటాయి<br>4.భక్తిని,నీతిని బోధిస్తాయి.. | 1. చిత్రాన్ని గమనించండి. చిత్రంలో ఎవరెవరు ఉన్నారు?<br>2. మీకు తెలిసిన ఇలాంటి నీతి పద్యాలను తెల్పండి?<br>3. మీకు తెలిసిన శతక కవుల పేర్లను చెప్పండి<br><br>**ఇంటి పని**<br>నీతి పద్యాలను నేర్చుకోవడం వలన కలిగే ఉపయోగాలు తెల్పండి.<br>శతకం అంటే ఏమిటి? |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

## రెండవ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు – అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 2 వ పీరియడ్ | * విద్యార్థులకు సూచనలు<br><br>1,2 & 3 పద్యాలు<br>1.క్షమ కలిగిన సిరి కలుగును ..<br>..........శౌరి సదయుడు తండ్రీ!<br><br>2.ధనమే మైత్రిని ...........<br>.................గువ్వల చెన్నా!<br><br>3.వృద్ధ జన సేవ .............<br>...................కుమారా! | 1. ఉపోద్ఘాతం- పలకరింపు<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* పాఠంలోని బొమ్మల ఆధారంగా విషయాన్ని ఊహించి చెప్పమంటాను<br>పాఠ్యాంశ బోధన – చర్చ – వివరణ<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని పద్యాన్ని క్రమాన్ని అనుసరించి రాగ,భావయుక్తంగా పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ పద్య భాగాలను వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. | <br><br><br><br>-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047 | 1.క్షమ = ఓర్పు,సహనం<br>2.మైత్రి = స్నేహం<br>వైరము =శత్రుత్వం (సొంత వాక్యం వ్రాయండి)<br>* శత్రుత్వం మనిషి పతనానికి కారణమౌతుంది.<br>1. ఓర్పు వలన ఏమి కలుగుతుంది ?<br>జ) ఓర్పు వలన సంపద కలుగుతుంది. విద్య అబ్బుతుంది.సుఖములు కలుగుతాయి. భగవంతుడైన శ్రీహరి సంతోషిస్తాడు.<br>2. గువ్వల చెన్న శతకము రచయిత ఎవరు?<br>జ) గువ్వల చెన్నడు<br>3. వృద్ధజన సేవ వలన కలిగే ఫలితాలు ఏవి ?<br>జ)బుద్ధి వికశిస్తుంది.ప్రవర్తన పవిత్రమౌతుంది, సంస్కారం ధర్మబద్ధమౌతుంది,పండితులు కీర్తిస్తారు.<br>ఇంటి పని<br>1. నీతిపద్యాలను తెలిపే కొన్ని శతకాల పేర్లు తెల్పండి.<br>2. శతకం అనగానేమి? |

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 3 వ<br>పీరియడ్ | 4,5&6 పద్యాలు<br>4.పరుల దిట్ట నోరు ........<br>..........హంస కాళికాంబ!<br><br>5.సత్యమే యశమునకు ..........<br>......నెట్టి వ్రతము చాలదు నగజా!<br>6.గురు భక్తియు ..........<br>..........యవసర లక్షణముల్ ! | 1. ఉపోద్ఘాతం- పలకరింపు<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* పాఠంలోని బొమ్మల ఆధారంగా విషయాన్ని ఊహించి చెప్పమంటాను<br>**పాఠ్యాంశ బోధన – చర్చ – వివరణ**<br>2. పాఠ్యాంశబోధన,చర్చ -అవగాహన<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని పద్యాన్ని క్రమాన్ని అనుసరించి రాగ,భావయుక్తంగా పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ పద్య భాగాలను వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను | చార్ట్ :<br>పద్య పరిమళం - 5 వ పద్యం<br>సత్యమే యశమునకు మూలము<br>సత్యమే భవమోహపాశ సంసృతి బాపున్<br>సత్యమే శీలము నిలుపును<br>సత్యముతో నెట్టివ్రతము చాలదు నగజా !<br>భావం; ఓ నగజా! సత్యం కీర్తికి మూలం సత్యం కోరికలను,భవబంధాలను నశింపజేస్తుంది సత్యం శీలాన్ని కాపాడుతుంది.<br>సత్యాన్ని మించిన పూజ లేదు. | 1 పెద్దలను గౌరవిస్తే ఏమికలుగుతుంది ?<br>జ) పుణ్యం కలుగుతుంది.<br>2. గురువుల పట్ల ఏమి ఉండాలి ?<br>జ) భక్తి, అపార నమ్మకం<br>3.విద్యార్థికి ఏమి అవసరం?<br>జ) గురువుల పట్ల భక్తి, చదువుల పట్ల అపార నమ్మకం,నిరంతరం కష్టపడే తత్వం, గ్రహించిన అంశాన్ని ధారణ చేయడం, నేర్చుకున్న అంశాన్ని వల్లెవేసుకోవడం .<br>1.నిరంతరం = ఎల్లప్పుడు<br>సొంతవాక్య ప్రయోగం చేయండి.<br>విద్యార్థులు నిరంతరం జ్ఞానాన్ని పొందాలి<br>ఇంటి పని<br>పరుల దిట్ట ..............<br>సత్యమే యశమునకు...........<br>పద్యాలను కంఠస్థము చేసి భావాన్ని నేర్చుము. |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 4 వ<br>పీరియడ్ | 7,8&9 పద్యాలు<br>7. చూడనగ్ని గాలి ........<br>.......... లోక మిత్ర! ఆంధ్ర పుత్ర!<br><br>8. చేసిన దుష్ట చేష్ట .............<br>..........జనులెల్ల రెఋంగ భాస్కరా!<br><br>9. కరమున నిత్య దానము ........<br>...........సిరి లేనియప్పుడున్. | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* పాఠంలోని బొమ్మల ఆధారంగా విషయాన్ని ఊహించి చెప్పమంటాను<br>**పాఠ్యాంశ బోధన – చర్చ - వివరణ**<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని పద్యాన్ని క్రమాన్ని అనుసరించి రాగ,భావయుక్తంగా పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ పద్య భాగాలను వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. | పర్యాయపదాలు<br>1.సిరి = శ్రీ,సంపద<br>ఈక్రింది పదాలకు పర్యాయ పదాలను తెల్పండి.<br>1. గాలి=<br>2.పసిడి=<br>3.దాశరథి=<br>4.రాగి=<br>5.వాణి=<br>6.వీనులు=<br><br>-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047 | 1. బాధలను తట్టుకుని మనుగడ సాగిస్తే ఏమి ఉంటుంది?<br>జ) మంచి భవిష్యత్తు<br>2. ఆంధ్రపుత్ర శతకాన్ని రాసిన కవి గురించి తెల్పండి?<br>జ) జెండామాన్ ఇస్మాయిల్, 20వ శతాబ్ది కవి.ఆంధ్రపుత్ర శతకాన్ని రాశారు.<br>3. సుభాషిత రత్నావళి శతక కవి పేరేమిటి?<br>జ) ఏనుగు లక్ష్మణ కవి.<br>పర్యాయపదాలు<br>1.సిరి = శ్రీ,సంపద<br>ఈక్రింది పదాలకు పర్యాయ పదాలను తెల్పండి.<br>1. గాలి =<br>2.వాణి=<br>3.దాశరథి=<br>**ఇంటి పని**<br>8,9 పద్యాలను కంఠస్థము చేసి భావాన్ని నేర్చుము. |

# 3వ సోపానం

<table>
<tr><th>పీరియడ్ సంఖ్య</th><th>బోధనాంశం</th><th>బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు</th><th>సామాగ్రి</th><th>మూల్యాంకనం</th></tr>
<tr>
<td>5 వ పీరియడ్</td>
<td>కవి పరిచయాలు<br></td>
<td><u>1. ఉపోద్ఘాతం- పలకరింపు</u><br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను. ఇంటి పనిని పరిశీలిస్తాను.<br>* బొమ్మల ఆధారంగా కవి ఎవరో గుర్తించి చెప్పమంటాను<br><u>కవి పరిచయం-చదివించుట - వివరణ</u><br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని కవుల క్రమాన్ని అనుసరించి పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ కవుల గురించి వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను.</td>
<td><u>కవుల వివరాలు తెలిపే పట్టిక</u>
<table>
<tr><th>క్రమ సంఖ్య</th><th>కవి పేరు</th><th>కాలం</th><th>శతకం పేరు</th></tr>
<tr><td>1.</td><td>పోతన</td><td>15 వశతాబ్దం</td><td>భాగవతం</td></tr>
<tr><td>2.</td><td>పక్కి అప్పల నరసయ్య</td><td>16 వ శతాబ్దం</td><td>కుమార శతకం</td></tr>
<tr><td>3.</td><td>మారద వెంకయ్య</td><td>16 వ శతాబ్దం</td><td>భాస్కర శతకం</td></tr>
<tr><td>4.</td><td>పోతులూరి వీరబ్రహ్మం</td><td>17 వ శతాబ్దం</td><td>కాళికాంబాసప్తశతి</td></tr>
<tr><td>5.</td><td>గువ్వల చెన్నడు</td><td>17 వ శతాబ్దం</td><td>గువ్వలచెన్న శతకం</td></tr>
<tr><td>6.</td><td>ఏనుగు లక్ష్మణ కవి</td><td>18 వ శతాబ్దం</td><td>సుభాషిత రత్నావళి</td></tr>
<tr><td>7.</td><td>చుక్కా కోటి వీరభద్రమ్మ</td><td>20 వ శతాబ్దం</td><td>నగజా శతకం</td></tr>
<tr><td>8.</td><td>గద్దల శాంయూల్</td><td>20 వ శతాబ్దం</td><td>హితోక్తి శతకం</td></tr>
<tr><td>9.</td><td>జెండామాన్ ఇస్మాయిల్</td><td>20 వ శతాబ్దం</td><td>ఆంధ్రపుత్ర శతకం</td></tr>
</table>
<u>కవుల చిత్రపటాలు</u><br>
 పోతన<br>
 అప్పల నరసయ్య<br>
 వీర బ్రహ్మం<br>
 ఇస్మాయిల్</td>
<td>1. భాస్కర శతకాన్ని రాసిన కవి గురించి తెల్పండి?<br>జ) మారద వెంకయ్య, 16 వ శతాబ్ది కవి.భాస్కర శతకాన్ని రాశారు.<br>2. కాళికాంబ శతకం మకుటాన్ని తెల్పండి?<br>జ) కాళికాంబ!హంస కాళికాంబ!<br><br><u>ఇంటి పని</u><br>శతక కవుల చిత్రాలతో పట్టికను రాసి చార్టును తయారు చేయుము</td>
</tr>
</table>

-prepared by N. పార్థ సారథి. S.A (TEL) 9866647047

# 4వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 6వ పీరియడ్ | ఉక్తలేఖనం | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను. ఇంటి పనిని పరిశీలిస్తాను.<br><br>**ఉక్తలేఖనం**<br>* పిల్లలచే ఉక్తలేఖనం నోటుపుస్తకాలలో రాయిస్తాను..<br>* ఉక్తలేఖనంలో ఉచ్చారణ స్పష్టంగా ఉండేవిధంగా జాగ్రత్తలు వహిస్తాను.<br>*ఒకరినొకరు చూచి రాయకుండా జాగ్రత్తలు పాటిస్తాను<br>*వినికిడి,దృష్టి లోపం ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తాను.<br>*ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకై ప్రత్యేక వ్యూహాలను అమలుచేస్తాను.<br>* కార్యక్రమ అనంతరం ఇచ్చిన ఉక్తలేఖన పదాలను నల్లబల్లపై రాసి వారి నోటు పుస్తకాలను సరిదిద్దుతాను.<br>* తప్పుగా రాసిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి ఉంచి వారిచేత ఆ పదాలను సాధన చేయిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం | క్షమ, సౌఖ్యము, మోక్షం, మైత్రి,ఘనత,పంకిలం, మేలిమి,కాళికాంబ, సూనృత వాణి ...... మొ.వి.<br><br>**ఇంటి పని**<br>దోషములుగా రాసిన పదాలను పరిశీలించి వాటిని సరిచేసి కొన్ని పదాలను కృత్యములుగా ఇస్తాను. |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

## 5వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 7 వ పీరియడ్ | అవగాహన – ప్రతిస్పందన | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను. ఇంటి పనిని పరిశీలిస్తాను<br><br>**సామర్థ్యాల సాధన – అవగాహన – ప్రతిస్పందన**<br>1.పాఠం అర్థం చేసుకోవడం, పద్యపాదాల అవగాహన, ప్రత్యేక పదాల అవగాహనను తెలుసుకొనేందుకు ప్రశ్నిస్తాను.<br>2.పద్యాలలోని నీతులుతెలుసుకోవడంలో ,పద్యపఠనం లో విద్యార్థులు ఏ స్థాయిలో ఉన్నారో ప్రశ్నించి గ్రహిస్తాను.<br>3.పాఠంలోని పద్యాలను రాగంతో భావానికి తగినవిధంగా పాడిస్తాను.<br>4.పాఠం ఆధారంగా ప్రశ్నలను అడిగి తగిన జవాబులను మాట్లాడిస్తూ రాయిస్తాను.<br>5.ప్రశ్నలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6.అపరిచిత పద్యాన్ని చదివించి దానిపై ప్రశ్నించడం ద్వారా వారి అవగానాశక్తిని తెలుసుకొంటాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br><br>చందమామ ఇచ్చు చల్లని వెన్నెల<br>తేనెటీగ ఇచ్చు తీపి మధువు<br>మనిషివైన నీవు మరి ఏమి తక్కువ<br>మంచిమాటలెపుడు మరువవద్దు! | 1.పాఠంలోని పద్యాలను రాగంతోనూ, భావానికి తగినట్లుగా పాడింపజేస్తాను.<br>2.మానవ జీవితంలో ధనం యొక్క అవసరాన్ని గురించి సొంతమాటల్లో చెప్పిస్తాను.<br>3.వృద్ధులకు సేవ చేయవలిసిన అవసరాన్ని గురించి సొంత మాటల్లో చెప్పండి.<br>4. పద్యాన్ని చదివి భావం రాయండి.<br>భావం :............................................<br>.......................................<br>....................................................<br>.................................................<br><br>**ఇంటి పని**<br>1. మీ ఇంటిలోని వృద్ధులకు మీరెలాంటి సేవచేశారో రాయండి.<br>2. నీ వద్ద ఉన్న ధనాన్ని ఎలాంటి అవసరాలకు ఉపయోగిస్తావు? |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

## 6వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 8 వ పీరియడ్ | వ్యక్తీకరణ- సృజనాత్మకత | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను. ఇంటి పనిని పరిశీలిస్తాను<br><br>**సామార్థ్యాల సాధన – స్వీయరచన - లఘు ప్రశ్నలు**<br>1.ప్రశ్నల స్వరూప స్వభావాలపట్ల అవగాహన కల్పిస్తాను..<br>2.సమాధానాల ముఖ్యాంశాలను రాబట్టిస్తాను.<br>3.సమాధానాల్లోని అంశాలను క్రమంలో అమర్చుతాను .<br>4.పాఠం ఆధారంగా ప్రశ్నలను అడిగి తగిన జవాబులను మాట్లాడిస్తూ రాయిస్తాను.<br>5.ప్రశ్నలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6.లఘు ప్రశ్నలలోని సమాధానాలలోని కీలకాంశాలను,పదాలను నల్లబల్లపై రాయిస్తాను.<br>7.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాన్ని ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br> | 1.క్షమ వలన ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయి?<br>2.వీరబ్రహ్మేంద్ర స్వామి జ్ఞానవంతుని లక్షణాలు గురించి ఏమని చెప్పారు?.<br>3.వృద్ధులను ఎందుకు సేవించాలి ?<br>4. సత్యవాక్కు వలన కలిగే ప్రయోజనాలు ఏవి?<br><br>**ఇంటి పని**<br>పాఠ్యాంశంలో ఇచ్చిన లఘుప్రశ్నలకు జవాబులు నోటు పుస్తకంలో రాయండి. |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 9 వ పీరియడ్ | వ్యక్తీకరణ- సృజనాత్మకత | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను. ఇంటి పనిని పరిశీలిస్తాను<br><br>**సామార్థ్యాల సాధన – స్వీయరచన - వ్యాస ప్రశ్నలు**<br>1.ప్రశ్నల స్వరూప స్వభావాలపట్ల అవగాహన కల్పిస్తాను..<br>2.సమాధానాల ముఖ్యాంశాలను రాబట్టిస్తాను.<br>3.సమాధానాల్లోని అంశాలను క్రమంలో అమర్చుతాను .<br>4.పాఠం ఆధారంగా ప్రశ్నలను అడిగి తగిన జవాబులను మాట్లాడిస్తూ రాయిస్తాను.<br>5.ప్రశ్నలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6.వ్యాస ప్రశ్నలలోని సమాధానాలలోని కీలకాంశాలను,పదాలను నల్లబల్లపై రాయిస్తాను.<br>7.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాన్ని ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br><br>**పద్యపరిమళం ద్వారా నేర్చుకున్న మంచి లక్షణాలు**<br>1. ఓర్పు వలన సంపద,సౌఖ్యం,చదువు వస్తాయి.<br>2.ధనం వలన స్నేహం, వైరం, కీర్తి కలుగుతాయి<br>3. వృద్ధులను సేవించాలి, పరులను తిట్టరాదు.<br>4. పెద్దలను కీర్తించాలి, సత్యమునే పలకాలి.<br>5. గురుభక్తి వినయం కలిగి ఉండాలి........ | 1. "బాధలోర్చుకున్న భవిత వర్ధిల్లురా"? ఈ విషయాన్ని కవి ఎలా తెలియజేశారు.<br>2. "రాగిపై పూసిన బంగారం చెదరిపోవు" అని కవి అనడంలో ఆంతర్యం ఏమిటి?.<br>3.మహాత్ములకు ఉండవలిసిన సహజ లక్షణాలు ఏవి?<br>4. శతక పద్యాలు ఆధారంగా మీరు నేర్చుకున్న మంచి లక్షణాలు రాయండి.<br><br>**ఇంటి పని**<br>పాఠ్యాంశంలో ఇచ్చిన వ్యాసప్రశ్నలకు జవాబులు నోటు పుస్తకంలో రాయండి. |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

# 7వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 10 వ పీరియడ్ | భాషాంశాలు | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను. ఇంటి పనిని పరిశీలిస్తాను<br>**సామర్థ్యాల సాధన – భాషాంశాలు**<br>1.పదాలకు అర్థాలు రాయిస్తాను.<br>2.సమానార్థక పదాలను గుర్తించి రాయిస్తాను.<br>3. వ్యతిరేఖార్థక పదాలను గుర్తింపజేసి విడిగా రాయిస్తాను.<br>4.ప్రకృతి – వికృతి పదాలను గుర్తింపజేస్తాను.<br>5.పద పట్టికను తరగతి కృత్యంగా జరిపిస్తాను.<br>6. పదాలను అర్థంచేసికున్న తీరును ప్రశ్నలడిగి వారియ అవగాహనను పరిశీలిస్తాను.<br>7.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాని కి ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br>**అర్థాలు –సొంతవాక్యాలు**<br>1.మనిషికి ధనంపై మోహం ఉండరాదు .<br>మోహం = కోరిక<br>**పర్యాయ పదాలు**<br>1.కరముతో అన్నం తింటాము.<br>హస్తములో జాతక రేఖలు ఉంటాయి.<br>జ) కరము – హస్తము<br>**వ్యతిరేఖపదాలు**<br>పాపం x పుణ్యం<br>**ప్రకృతి – వికృతి**<br>విద్య - విద్దె<br>**పద పట్టిక ఆధారంగా శతక కర్తలను గుర్తించండి. వాటిని ఖాళీలలో రాయండి.**<br>1.ధూర్జటి రాసిన శతకం = శ్రీ కాళహస్తీశ్వర శతకం<br>2. మారద వెంకయ్య రాసిన శతకం = భాస్కర శతకం | *కింది వాక్యాలను చదివి గీతగీసిన పదాలకు అర్థాలు రాయండి.<br>1. క్షమ వలన సిరి లభిస్తుంది.<br>క్షమ = .........................................<br>2.స్నేహితులతో వైరం మంచిది కాదు.<br>వైరం =.........................................<br>3.తామరలు పంకిలం నుండి వికసిస్తాయి .<br>పంకిలం =.....................................<br>*కింది వాక్యాలలో పర్యాయపదాలు గుర్తించండి<br>2.ధనమే అన్నింటికీ మూలం .<br>సంపద లేక పేదలు ఆకలితో పస్తులుంటారు.<br>3.ఆడపిల్ల చదువు అవనికే వెలుగు .<br>భూకంపం వల్ల పుడమి కుంగుతుంది.<br>* కింది పదాలకు వ్యతిరేఖ పదాలను రాయండి.<br>1. ధర్మం X ........ 2. సురులు X ..............<br>3. విద్య X ............ 4. చెడు X ................<br>*కింది ప్రకృతి –వికృతి పదాలను జతపరచండి.<br>1. విద్య ( ) (అ) అంచ<br>2. అగ్ని ( ) (ఆ ) విద్దె<br>3. ధర్మం ( ) (ఇ) మొగము<br>4. హంస ( ) (ఈ) అగ్గి<br>5. ముఖము ( ) (ఉ) దమ్మము |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 11 వ పీరియడ్ | వ్యాకరణాంశాలు | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను<br>సామార్థ్యాల సాధన – వ్యాకరణాంశాలు -సంధులు – ఉకార సంధి<br>1.సంధి అంటే ఏమిటో తెలియజేస్తాను.<br>2. పదాలను విడదీస్తు తేడాలను గమనింపజేస్తూ పదాలను చదివించి రాయిస్తాను.<br>3.సంధుల పై తరగతి కృత్యంగాసాధన చేయిస్తాను.<br>4. ఉకార సంధి పదాలను అర్థంచేసికున్న తీరును ఉక్తలేఖనం ద్వారా అవగాహనను పరిశీలిస్తాను.<br>5.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాని కి ప్రోత్సహిస్తాను.<br>6.దోషాలను సరిచేస్తాను.<br>7.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను | నల్లబల్ల, బాల వ్యాకరణము<br>సంధిని పరిచయం చేయుట<br>** సంధి జరిగే సమయంలో మొదటి పదం చివరి అచ్చు పోయి రెండవ పదంలో మొదటి అచ్చు మిగులుతుంది.ఇటువంటి మార్పును సంధి అంటారు.<br>పూర్వ పరస్వరంబులకు పరస్వరంబు ఏకాదేశంబగుట సంధి అనబడును.<br>ఉకార సంధి<br>ఉదా: జనులు + ఎల్ల = జనులెల్ల<br>(1 వ పదం ) (2 వ పదం) (సంధి చేయగా వచ్చిన పదం)<br>పూర్వపదం పరపదం సంధిపదం<br>1. జనులు → లు = ల్ + ఉ → పూర్వపద స్వరం (స్వరం అనగా అచ్చు ) →<br>2. ఎల్ల = ఎ పర పద స్వరం (స్వరం అనగా అచ్చు )<br>జను (ల్+ఉ) + ఎల్ల = (ల్+ఉ) + అ = జనులెల్ల<br>ఉదా: దెబ్బలకు + ఓర్చి = దెబ్బలకోర్చి<br>(దెబ్బల(క్ +ఉ )+ ఓ ర్చి = దెబ్బల కో ర్చి<br>ఉత్తునకు అచ్చు పరమైనప్పుడు సంధి నిత్యము<br>హ్రాస్వమైన ఉకారమునకు అచ్చు పరమైతే సంధి జరుగును | **ఇంటి పని:**<br>అ ) కింది పదాలను విడదీయండి<br>1. సౌఖ్యములెల్లన్= సౌఖ్యములు +ఎల్లన్ = ఉకార సంధి<br>2. పంకిలమౌను = ...+......=( )<br>3. కార్యములెల్ల = ...+......=( )<br>ఆ ) కింది పదాలను కలిపిరాయండి<br>ఉదా:సొమ్ములు + అగుచు =(ల్ +)ఉ +అ= ల -సొమ్ములగుచు<br>1. సూర్యుడు +ఒక =<br>2.బాధలు +ఓర్చుకున్న=<br>**ఇంటి పని:**<br>ఉకార సంధి పదాలను రాసి, ఆ పదాలను విడదీసి మార్పులను గమనించండి.<br>-prepared by N.పార్ధ సారథి. S.A (TEL)<br>9866647047 |

| పిరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 11 వ పీరియడ్ | వ్యాకరణాంశాలు | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను<br>**సామార్ధ్యాల సాధన – వ్యాకరణాంశాలు**<br>- యడాగమ సంధి<br>1.సంధి గురించి మరలా ఒకసారి సింహావలోకనం గావిస్తాను.<br>2.పదాలు విడదీసి సంధులను గుర్తింపజేస్తాను..<br>3.సంధి నియమాలు/సందర్భాల పట్ల అవగాహన కల్పిస్తాను.<br>4.తరగతి చర్చ ద్వారా సంధి నియమాలను అవగాహనను కల్పిస్తాను..<br>5.సంధి జరగనప్పుడు జరిగే మార్పులను 'యడాగమసంధి' ద్వారా ఎలా సంధి పదాలను సాధించ వచ్చో ఉదాహరణల ద్వారా చూపుతాను .<br>6. పదాలను అర్ధంచేసికున్న తీరును ప్రశ్నలడిగి వారియ అవగాహనను పరిశీలిస్తాను.<br>7.కొన్ని ఉదాహరణల ద్వారా మూల్యాంకనం చేస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | యడాగమ సంధి<br>శుద్ధి+అగును= (ద్+ఆ)+అ=~~శుద్ధగును X~~<br>శుద్ధి+అగును =(ద్ధి+య్+అగును)= శుద్ధియగును<br>లేని +అప్పుడున్=ని+య్+అప్పుడున్ =లేనియప్పుడున్<br>పై పదాలలో 'య్' ఆధనంగా వచ్చి చేరింది.<br>ఇలా చేరడాన్ని 'యడాగమం'అంటారు.<br>మూసినంతటన్ =మూసిన +అంతటన్<br>=(న్ +అ=న) =మూసినంతటన్ (సంధి జరిగితే)<br>మూసినంతటన్ =మూసిన +య్+అంతటన్<br>=మూసినయంతటన్ (సంధి జరగకపోతే)<br>*అత్వంపై, ఇత్వంపై సంధి జరగచ్చు.జరగకపోవచ్చు.<br>దీనినే 'వైకల్పికం' అంటారు.<br>సూత్రము: సంధిలేనిచోట స్వరంబునకంటే పరమైన స్వరానికి యడాగమము వస్తుంది. | **కింది పదాలను కలిపి రాయండి.**<br>ప్రేమ +ఒసంగ=............(..............)<br>ముట్టక+ఉండదదేట్లు=.........(..............)<br><br>**ఇంటి పని:**<br>యడాగమ సంధి పదాలను రాసి,<br>ఆ పదాలను విడదీసి మార్పులను గమనించండి.<br>-prepared by N.పార్ధ సారథి. S.A (TEL)<br>9866647047 |

<table>
<tr><th>పిరియడ్ సంఖ్య</th><th>బోధనాంశం</th><th>బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు</th><th>సామాగ్రి</th><th>మూల్యాంకనం</th></tr>
<tr>
<td>11 వ పీరియడ్</td>
<td>వ్యాకరణాంశాలు</td>
<td>1. ఉపోద్ఘాతం- పలకరింపు<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>సామార్థ్యాల సాధన -వ్యాకరణాంశాలు<br>– సవర్ణదీర్ఘసంధి<br>1.సంధి గురించి మరలా ఒకసారి సింహావలోకనం గావిస్తాను.<br>2.పదాలు విడదీసి సంధులను గుర్తింపజేస్తాను..<br>3.సంధి నియమాలు/సందర్భాల పట్ల అవగాహన కల్పిస్తాను.<br>4.తరగతి చర్చ ద్వారా సంధి నియమాలను అవగాహనను కల్పిస్తాను..<br>* సవర్ణదీర్ఘ సంధిని పరిచయం చేస్తాను<br>5.సంధి జరిగినప్పుడు కలిగే మార్పులను ఉదాహరణల ద్వారా చూపుతాను .<br>6.కొన్ని ఉదాహరణల ద్వారా మూల్యాంకనం చేస్తాను.<br>7.దోషాలను సరిచేస్తాను.<br>8.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను.</td>
<td>సవర్ణదీర్ఘసంధి<br><br><br>సవర్ణదీర్ఘసంధి సూత్రము<br>అ,ఇ,ఉ,ఋ లకు సవర్ణాచ్చులు పరమైనప్పుడు వానికి దీర్ఘము ఏకాదేశమగును.<br>ఉదా: కాళిక+అంబ=కాళికాంబ<br>(క్+అ)+అ= ఆ ⟶ (దీర్ఘము)</td>
<td>ఇంటి పని<br>**కింది పదాలను విడదీసి, సంధిపేరు రాయండి<br>కాళికాంబ = కాళిక+అంబ= సవర్ణదీర్ఘ సంధి<br><br>గురూపదేశం=.........+........... = ( )<br>చరణాభివాదనం =........+.........=( )<br>విద్యార్థి =........+............. .=( )<br>ఋషీశ్వరుడు=..........+........... .=( )<br><br>ఇంటి పని:<br>సవర్ణదీర్ఘ సంధి పదాలను రాసి, ఆ పదాలను విడదీసి మార్పులను గమనించండి.<br><br>-prepared by N.పార్థ సారథి. S.A (TEL)<br>9866647047</td>
</tr>
</table>

<table>
<tr><th>పీరియడ్ సంఖ్య</th><th>బోధనాంశం</th><th>బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు</th><th>సామాగ్రి</th><th>మూల్యాంకనం</th></tr>
<tr>
<td>12 వ<br>పీరియడ్</td>
<td>వ్యాకరణాంశాలు</td>
<td><u>1. ఉపోద్ఘాతం- పలకరింపు</u><br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను<br><u>సామార్ధ్యాల సాధన – వ్యాకరణాంశాలు</u><br><u>చతుర్థీ విభక్తి</u><br>1.విభక్తులను గురించి పరిచయం చేస్తాను.విభక్తులు అంటే ఏమిటో తెలియజేస్తాను.<br>2.విభక్తుల పట్టికను ప్రదర్శిస్తాను .<br>3.విభక్తులను ఉపయోగించడం ద్వారా పదాల మధ్య వచ్చే అర్థాన్ని ఎలా తెలుసుకోవచ్చో వివరిస్తాను.<br>4.తరగతి చర్చ ద్వారా విభక్తులను అవగాహనను కల్పిస్తాను..<br>5. <u>చతుర్థీ విభక్తి</u>గురించి వివరిస్తాను<br>6. విభక్తులను అర్థంచేసికున్న తీరును ప్రశ్నలడిగి వారియ అవగాహనను పరిశీలిస్తాను.<br>7.కొన్ని ఉదాహరణల ద్వారా మూల్యాంకనం చేస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను.</td>
<td>నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br><br>పదాల మధ్య అర్థసంబంధాన్ని ఏర్పరచడానికి ఉపయోగించే వాటిని ‘విభక్తులు’ అంటారు.<br><br>విభక్తుల పట్టిక ;
<table>
<tr><th>ప్రత్యయాలు</th><th>విభక్తులు</th></tr>
<tr><td>డు, ము, వు, లు</td><td>ప్రథమా విభక్తి</td></tr>
<tr><td>ని(న్), ను(న్), ల(న్), కూర్చి, గురించి</td><td>ద్వితీయా విభక్తి</td></tr>
<tr><td>చేత(న్), చే(న్), తోడ(న్), తో(న్)</td><td>తృతీయా విభక్తి</td></tr>
<tr><td>కొఱకు(న్), కై (కోసం)</td><td>చతుర్థీ విభక్తి</td></tr>
<tr><td>వలన(న్), కంటె(న్), పట్టి</td><td>పంచమీ విభక్తి</td></tr>
<tr><td>కి(న్), కు(న్), యొక్క లో(న్), లోపల(న్)</td><td>షష్ఠీ విభక్తి</td></tr>
<tr><td>అందు(న్), న(న్)</td><td>సప్తమీ విభక్తి</td></tr>
<tr><td>ఓ, ఓయి, ఓరి, ఓసి</td><td>సంబోధన ప్రథమా విభక్తి</td></tr>
</table>
**చతుర్థీ విభక్తి : త్యాగము, ఉద్దేశ్యాన్ని తెలుపునప్పుడు ఈ విభక్తిని వాడతాము<br>గాలి కొరకు కిటికీలు తెరిచారు.<br>ఇక్కడ కిటికీలు తెరవడానికి ఉద్దేశ్యము గాలి.<br>పనిని ఉద్దేశించి చేసే క్రియలు కలిగిన వాక్యాలలో ఈ విభక్తి వస్తుంది.</td>
<td>* కిందిగీతగీసిన పదాలలోని ప్రత్యయాలను గుర్తించి ఏ విభక్తులో రాయండి.<br>1. వృద్ధ జనుల యొక్క సేవ = షష్ఠీ విభక్తి<br>2. పరులను తిట్ట నోరు =..................<br>3.సుత్తి దెబ్బలకు ఓర్చి =..................<br>4. గురువు యందు భక్తి =....................<br>* క్రింది పట్టికను గమనించి,పట్టిక ఆధారంగా జత పరచి రాయండి.
<table>
<tr><td>1.</td><td>పంట</td><td rowspan="7">కొరకు</td><td rowspan="7">పావురాలు నేలపై వాలాయి<br>పుత్రకామేష్టి యాగం చేశారు<br>కట్టెలు కొట్టబడినవి<br>పద్యాలు వేచి ఉన్నాయి<br>బలి నేలను దానం చేశాడు<br>కిటికీలు తెరిచారు</td></tr>
<tr><td>2.</td><td>గాలి</td></tr>
<tr><td>3.</td><td>తిండి గింజల</td></tr>
<tr><td>4</td><td>వామనుని</td></tr>
<tr><td>5</td><td>సూర్యోదయం</td></tr>
<tr><td>6.</td><td>దశరథుడు</td></tr>
<tr><td></td><td>పుత్ర సంతానం</td></tr>
</table>
ఉదా; తిండి గింజల కొరకు పావురాలు నేలపై వాలాయి<br>1. పంట కొరకు=.............................<br>2. గాలి కొరకు=.............................</td>
</tr>
</table>

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 12 వ పీరియడ్ | వ్యాకరణాంశాలు | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను<br>**సామార్ధ్యాల సాధన – ఆగమం –ఆదేశం**<br>1.సంధి గురించి మరలా ఒకసారి సింహావలోకనం గావిస్తాను.<br>2.పదాలు విడదీసి సంధులను గుర్తింపజేస్తాను..<br>3.సంధి నియమాలు/సందర్భాల పట్ల అవగాహన కల్పిస్తాను.<br>4.తరగతి చర్చ ద్వారా సంధి నియమాలను అవగాహనను కల్పిస్తాను..<br>* ఆగమం,ఆదేశాలను పరిచయం చేస్తాను<br>5.సంధి జరిగినప్పుడు కలిగే మార్పులను ఉదాహరణల ద్వారా చూపుతాను .<br>6.కొన్ని ఉదాహరణల ద్వారా మూల్యాంకనం చేస్తాను.<br>7.దోషాలను సరిచేస్తాను.<br>8.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్లబల్ల, మైండ్ మ్యాపింగ్<br>**ఆగమం**<br>1. మాయమ్మ వంట రుచికరంగా చేస్తుంది.<br>మాయమ్మ = మా +అమ్మ = ~~మామ్మ~~ X<br>మా + (య్+అ)= మాయమ్మ<br>*పై ఉదాహరణలో పూర్వ పర స్వరాలకు మధ్యలో ‘య్’ అదనంగా వచ్చి చేరింది.<br>2.గంగవ్వ బీదరాలు = బీద +ఆలు<br>బీద +(ర్)+ఆలు =బీదరాలు<br>*పై ఉదాహరణలో పూర్వ పర స్వరాలకు మధ్యలో ‘ర్’ అదనంగా వచ్చి చేరింది.<br>ఇలా ఒక అక్షరం ప్రక్కన మరియొక అక్షరం చేరడాన్ని ‘ఆగమం’ అంటారు.<br>**ఆదేశం**<br>1. తల్లిదండ్రులకు కష్టం కలిగించరాదు..<br>తల్లిదండ్రులు = తల్లి +తండ్రులు<br>*పై ఉదాహరణలో పూర్వ పర స్వరాలు కలిసినప్పుడు ఒక అక్షరాన్ని తొలగించి మరొక అక్షరం చేరింది.<br>2.సుధ సంతలో కూరగాయలు కొన్నది<br>= కూర + కాయలు = కూరగాయలు<br>*పై ఉదాహరణలో పర పదంలో అక్షరాన్ని తొలగించి ‘గ’ వచ్చి చేరింది.<br>ఇలా ఒక అక్షరాన్ని తొలగించి మరొక అక్షరం చేరడాన్ని ‘ఆదేశం’ అంటారు. | కింది పదాలను చదివి గీతగిసిన పదాలను విడదీసి రాయండి.<br>1. దుక్కిటెద్దు రంకె వేసింది.<br>2.పిల్లల మనసు చిగురుటాకు వంటిది.<br>3.సుమతి గుణవంతురాలు.<br>1. దుక్కిటెద్దు = దుక్కి +(ట్)+ఎద్దు<br>2. చిగురుటాకు =..............+................<br>3. గుణవంతురాలు=...........+................<br><br>కింది పదాలను చదివి గీతగిసిన పదాలను విడదీసి రాయండి.<br>1. రాజుకు గుఱ్ఱపు కళ్ళెం దొరికింది.<br>2. కరోనా సోకకుండా ఉండాలంటే కాళ్లసేతులు శుభ్రంగా కడుక్కోవాలి<br>1. గుఱ్ఱపు కళ్ళెం = గుఱ్ఱము +కళ్ళెం<br>2. కాళ్లసేతులు=..........+......................<br>**ఇంటి పని:**<br>ఆగమ, ఆదేశాలు గురించిన ఉదాహరణలు రాయండి. |

-prepared by N.పార్ధ సారధి. S.A (TEL) 9866647047

# 9వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 13 వ పీరియడ్ | ప్రాజెక్ట్ వర్క్ | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను<br>**సామార్థ్యాల సాధన – ప్రాజెక్ట్ వర్క్**<br>1. ప్రాజెక్ట్ వర్క్ కోసం తరగతి జట్లను సిద్ధం చేస్తాను.<br>2.గత ప్రాజెక్ట్ వర్క్ లో గల లోపాలు మరలా పునరావృతం కాకుండా తగు సూచనలు చేస్తాను.<br>3.ప్రాజెక్ట్ అంశాలు కు సంబంధించినా విశ్లేషణ చేస్తాను.<br>4.వారి ప్రాంతంలోని దర్శనీయ స్థలాలపై అవగాహన కల్గిస్తాను.<br>5.ప్రాజెక్ట్ వర్క్ కి సంబంధించిన అంశాలు ఎక్కడెక్కడ లభిస్తాయో సూచిస్తాను.<br>6. గ్రంథాలయ పుస్తకాలు, ఇంటర్నెట్ URL లు తెలియజేస్తాను.<br>7.కొన్ని ఉదాహరణల ద్వారా మూల్యాంకనం చేస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9. జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | ప్రాజెక్ట్ వర్క్ నమూనా | **ఇంటి పని:**<br>శతక కవులకు సంబంధించిన విషయాలను సేకరించి పట్టికను తయారు చేయండి.<br>(రెండవ మూల్యాంకనం) |

**ప్రాజెక్ట్ వర్క్ నమూనా**

| క్ర.సం. | కవి పేరు | కాలం | శతకం పేరు | ఇతర విషయాలు |
|---|---|---|---|---|
| 1. | వేమన | 17 వ శతాబ్దం | వేమన శతకం | - |
| 2. | బద్దెన | 17 వ శతాబ్దం | సుమతీ శతకం | - |
| 3. | పక్కి అప్పల నరసయ్య | 16 వ శతాబ్దం | కుమార శతకం | కుమారీ శతకం |



-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

## 8వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
| --- | --- | --- | --- | --- |
| 13 వ పీరియడ్ | చమత్కార పద్యం & నేనివి చేయగలనా? | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>**సామార్థ్యాల సాధన – చమత్కార పద్యం**<br>1.చమత్కార పద్యాన్ని పిల్లలచేత చదివింపజేసి వివరిస్తాను.<br>2.అందులోని విశేషాలను తెలియజేస్తాను..<br>3..పూర్తి తరగతి కృత్యంగా నిర్వహిస్తాను.<br>4.. కీలకాంశాలను,పదాలను నల్లబల్లపై రాయిస్తాను.<br>5. సొంతశైలిలో కొన్ని వాక్యాలు రాయడాన్ని ప్రోత్సహిస్తాను.దోషాలను సరిచేస్తాను.<br>6.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా కొన్ని విభక్తి ప్రత్యయాలను ఉపయోగించి వాక్యాలలో విభక్తులను గుర్తించమని చెప్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం,<br><br>చలన శక్తి గలదు జంతువు గాదది<br>చేతులెపుడు తిప్పు శిశువు గాదు<br>కాళ్ళు లేవు సర్వకాలంబు నడచును<br>దీని భావమేమి తిరుమలేశ!<br><br> | -prepared by N.పార్థ సారధి. S.A (TEL)<br>9866647047 |

## ౨వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసనవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 14 వ పీరియడ్ | నేనివి చేయగలనా? | **<u>1. ఉపోద్ఘాతం- పలకరింపు</u>**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br><u>నేనివి చేయగలనా? – విద్యార్థి స్వీయ మూల్యాంకనం – పరిశీలన</u><br><br>1.ఈ శీర్షిక ద్వారా నాలుగు ప్రశ్నలకు సమాధానాలు గుర్తింపజేస్తాను.<br>2. గుర్తించని విద్యార్థులు ఎంతమంది ఉన్నారో తెలుసుకుంటాను.<br>3. 20% కంటే ఎక్కువమంది వెనుకబడి ఉంటే బోధనతో పునర్బలనం చేయిస్తాను.<br>4. తక్కువ ఉంటే సలహాలు, సూచనలతో ప్రోత్సహిస్తాను. | పాఠ్యపుస్తకం |  |

-prepared by N.పార్థ సారధి. S.A (TEL) 9866647047

** పాఠశాల నిర్వహణ, వ్యక్తిగత సెలవులను అనుసరించి పాఠ్యప్రణాళికలో మార్పులు-చేర్పులూ చేసుకోవలెను.

** ఉపాధ్యాయుని,విద్యార్థుల, ప్రధానోపాధ్యాయుని ప్రతిస్పందనలను తప్పనిసరిగా రికార్డు చేయవలెను.

(మాకు తెలిసినంత విజ్ఞానంతో తయారు చేసినది. ఇదియే ప్రామాణికం కాదు)

* మీ విలువైన సలహాలు, సూచనలను అందించగలరని మనవి. - అక్షరార్చన.కామ్